విధానాలు నచ్చే టీడీపీలోకి...

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ విదానాలు, క్రమశిక్షణ అంతకు మించి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు నచ్చే టిడిపి పార్టీలోకి చేరానని సారవకోట మండలం మధనాపురం మాజీ సర్పంచ్ కోనారి సింహాచలం అన్నారు. శుక్రవారం రాత్రి మధనాపురం గ్రామంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు సింహాచలంకు టిడిపి కండువ వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టెక్కలి శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, నరసన్నపేట మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో పని చేస్తానన్నారు. ముఖ్యంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రసంగం రాత్రి 11గంటలు దాటినప్పటికీ ప్రజలంతా ఆశక్తికరంగా వినటం ఆశ్చర్యకరం. ఈకార్యక్రమంలో కోటబొమ్మాళి, సారవకోట మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఈనెల 25న 14వ జాతీయ ఓటరు దినోత్సవం

ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎం.నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఓటు ప్రాధాన్యం తెలిసేలా జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు. జనవరి 25న నిర్వహించనున్న 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున 'నథింగ్ లైక్ ఓటింగ్', 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' నినాదాలతో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని పిలువునిచ్చారు. జిల్లా, బూత్‌స్థాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా యువత, సీనియర్ సిటిజన్లకు ఓటరు దినోత్సవ అవశ్యకత తెలియజేయాలన్నారు. పోలింగ్ బూత్‌లలో నిర్వహించే కార్యక్రమాలలో కొత్త ఓటరుగా నమోదైన వారికి ఎపిక్ కార్డులు అందించి సత్కరించాలని ఆయా ఏఈఆర్వోలు, ఈఆర్వోలు అందుకు తగ్గ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా ఆయా శాఖల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నవీన్ స్పష్టం చేశారు.

ఆంధ్రా వాలీబాల్ జట్టుకు అభిరామ్ ఎంపిక

విశాలాంధ్ర-కవిటి : ఈనెల 11వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర వాలీబాల్ జుట్టు ఎంపికల్లో కవిటి మండలం ప్రగడ పుట్టుగ గ్రామంకు చెందిన బద్ద అభిరామ్ ఎంపిక అయినట్లు డిఎస్‌డిఓ కల్లేపల్లి శ్రీధర్‌రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. చెన్నైలో ఈనెల 31వ తేదీ వరకు జరగబోవు ఖేలో ఇండియా యూత్ నేషనల్ గేమ్స్ లో రాష్ట్ర వాలీ బాల్ జట్టు తరుపున బద్ద అభిరామ్ పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వాలీబాల్ ప్రెసిడెంట్ ధర్మాన క్రిష్ణ దాస్,స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, పి.ఈ.టి,పి.డి. ఎస్ అడ్వైజర్ సుందరరావు మాస్టార్,జిల్లా వాలీ బాల్ సెక్రెటరీ రామచంద్రుదు,మాజీ సెక్రెటరీ పోలినాయుడు, జిల్లా వాలీబాల్ కోచ్ హరిబాబు, జాయింట్ సెక్రెటరీ బల్లెడ రమేష్,పిడి పిఈటిల సంఘం అధ్యక్షుడు ఎస్‌వి రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వైవి రమణ, ట్రెజరర్ సతీష్ అభిరామ్‌కు అభినందించారు.

23న వైఎస్ షర్మిల ఇచ్ఛాపురం రాక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఈనెల 23న ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరగనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల విచ్చేయుచున్నారని శ్రీకాకుళం డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23 ఉదయం విశాఖపట్నం నుండి షర్మిల జాతీయ రహదారి గుండా ఇచ్ఛాపురం చేరుకుంటారని, ముందుగా ఇచ్ఛాపురంలో తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ముగించిన విజయ చిహ్నాం వద్ద ఆయనకు నివాళులర్పించి అనంతరం ఇచ్ఛాపురం పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్ జె ఫంక్షన్ హాలులో జరగబోయే సమావేశంలో ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఆమెతోపాటు పలువురు కాంగ్రెస్ ప్రముఖులు కూడా విచ్చేస్తున్నారని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

వెంకన్న నైవేద్యానికి సేంద్రీయ బెల్లం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మారుమూల ప్రాంత సేంద్రియ బెల్లం శ్రీవారి వెంకన్న కి నైవేద్యం తయారు చేసేందుకు ఒప్పందం కుదిరిన నేపథ్యంలో తయారీదారులు ఉత్సాహంగా బెల్లం లోడు లారీతో పంపిస్తున్నారు. సిక్కోలు జిల్లా ఆమదాలవలస మండలంలో గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న నక్క చిరంజీవి అనే రైతు దగ్గర నుండి రైతు సాధికార సంస్థ, ఏపీ మార్క్ ఫైడ్ ప్రకృతి వ్యవసాయ మేనేజర్ రేవతి ఆధ్వర్యంలో రసాయన రహిత బెల్లాన్ని 10 టన్నులు తిరుమల తిరుపతి దేవస్థానం కి ప్రసాదంగా పంపించడం జరిగింది. ఈ విధంగా ఎస్టివాడ గ్రామంలో తయారు చేసిన బెల్లాన్ని తిరుమల స్వామివారికి ప్రసాదంగా పంపించడం ఎంతో భాగ్యమని రైతు చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ మేనేజర్ రేవతి ఈ సంవత్సరం 40 టన్నులు బెల్లము రైతు సంఘాలు ద్వారా పంపిస్తామని వాటికి గాను రైతులు చేత ప్రాసెసింగ్ యూనిట్లు గ్రామంలో 32 మందితో సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ డీఎం రమణి, సూపర్వైజర్ కళ్యాణ్, మార్కెటింగ్ ఎస్‌ఎఫ్ఏ శివాజీ, మార్కెటింగ్ ఎంటి శోభన్‌బాబు, చిన్నముదు, కృష్ణవేణి తిరుపతి లక్ష్మి జానకి రామ్ బూర్జి టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కాలిపోయిన కుటుంబలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ శాసన సభ్యులు, టీడీపీ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు : రామక్రిష్ణ పురంగ్రామంలో నిన్నఅర్ధరాత్రి ప్రమాదవశాత్తు జమాన అసిరినాయుడు, మల్లేష్, జామి రమణమ్మ ల పూరిఇల్లు కాలిపోయింది. మాజీ శాసన సభ్యులు -టీడీపీ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి ఈ సంధర్భంగా ఆదివారం వారిని కలిసి పరామర్శించి 25కేజీల బియ్యం, మరియు దుస్తులు పంపిణి చేశారు. తమకు అన్ని విధములుగా అండగా ఉంటాను అని భరోసా కల్పిస్తూ కాలిపోయిన ఇల్లు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని నూతన ఇల్లు నిర్మించవలసిందిగా రమణమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, సీనియర్ నాయకులు మాజీ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, సీనియర్ నాయకులు, సనపల రమణమూర్తి, కొబగపు ఉత్తర కుమార్, తెలుగు యువత అధ్యక్షులు గుండ రామకృష్ణ, గ్రామ నాయకులు, రేగాణ సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం

నాలుగు పూరిళ్లు దగ్ధం



విశాలాంధ్ర-జలుమూరు : రామకృష్ణాపురంలో ఆదివారం తెల్లవారుజామున అగ్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న అగ్రి మాపక సిబ్బంది ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని జలుమూరు ఏస్‌ఐ పారినాయుడు తెలియచేశారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-మందస : మహిళా సాధికారతే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. ఆదివారం మండలం బి.ఎస్.పురంలో వైస్సార్ ఆసరా ప్రిలాంచింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ వైస్సార్ ఆసరా 4 విడత కు సంబంధించిన డబ్బులు 66 డ్వాక్రా గ్రూపులకు గాను 549మహిళా సభ్యులకు 43లక్షలు 28వేలు రూపాయలు ప్రభుత్వం డ్వాక్రా రుణ మాఫీ చేసారని, ఈమొత్తాన్ని డ్వాక్రా మహిళలు తమ కుటుంబ జీవనోపాదులు మెరుగు పరుచుకోవడానికి ఉపయోగించుకోవచ్చుని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పూర్తి సాధికారిత కల్పిస్తున్నారని ఏపీఎం తెలిపారు. అలాగే స్థానిక ఎంపీటీసీ షణ్ముఖరావు మాట్లాడారు ఈ కార్యక్రమం లో సీసీ తేజ వీవోఏలు నెయ్యాల పుణ్యవతి, బిపల రాణి, ఆసరా లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. డోకులపాడు గ్రామానికి చెందిన లండ ఆదినారాయణ సముద్రలో చేపల వేటకు వెళ్లి తెప్ప బోల్తాపడి మరణించారు. ఆదివారం మృతుని భార్య లండ కమలమ్మకు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో లమండల సచివాలయ కన్వీనరు వడ్డి కరుణ్‌కుమార్, యంపల్ల పాపారావు, ఎంపిటిసి ప్రతినిధి కొవిరి ఢిల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ వడ్డి కామరాజులు పాల్గొన్నారు.

క్రామేడ్ రామేశ్వరరావు కుటుంబసభ్యులను దేవానందరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం గ్రామానికిచెందిన యుటిఎఫ్ నాయకుడు కామ్రేడ్ రామేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్ష సంచాలకుడు (ఏపీ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్), పూర్వపు శ్రీకాకుళం డీఈవో దేవానందరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మృతికిగల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటీఎఫ్ నాయకులు వై. వాసుదేవరావు, గొండు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బంగారంతో జైశ్రీరామ్ విల్లు

విశాలాంధ్ర-పలాస : అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా స్వర్ణ విల్లును అద్భుతంగా తయారు చేసి దానిపై జై శ్రీరామ్ అనే తెలుగు అక్షరాలను రాసి అందరిని ఆకట్టుకుంది. కాశీబుగ్గకు చెందిన కొత్తపల్లి రమేస్ ఆచారి సూక్ష్మస్వర్ణ రామ బాణాన్ని సూదిమొనపై నిలిచిపోయే విధంగా తయారు చేసి తన కల నైపుణ్యాన్ని ప్రదర్శించారు. దీని ఎత్తు అర సెంటిమీటరు, వెడల్పు సెంటిమీటరుగా తెలిపారు. దీని తయారికీ రెండు గంటలు సమయం పట్టిందని, కేవలం 60 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి పలిచటి బంగారపు రేకుపై తయారు చేసినట్లుగా రమేష్ తెలిపారు. రమేష్ తయారు చేసిన సూక్ష్మ రామ బాణం పలువురు చూసి అభినందనలు తెలిపారు.

బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు మరి ఆమదాలవలస నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కూన రవికుమార్ అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమాన్ని సరుబుజ్జిలి మండలంలో పదాల వారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బీసీల వెన్ను విరుస్తుందని, సామాజిక న్యాయం పేరుతో బీసీల గొంతు కోసిందని రవికుమార్ విరుచుకుపడ్డారు. సుమారు 75 వేల కోట్ల బీసీ సప్లై నిధులు దారి మళ్ళించారని, బీసీ వెల్ఫేర్ సొమ్ము ఏమైందో చెప్పాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులు 16 వేల కోట్ల రూపాయలు చేజార్చుకున్నామని, ఏ విధంగా మీరు బీసీలకు మేలు చేశారో చెప్పాలని నిలదీశారు. చేనేత, మత్స్యకార, రజక మరియు నాయి బ్రాహ్మణ వంటి వివిధ కులాలకు చంద్రబాబు నాయుడు హయాంలో 90శాతం సబ్సిడీతో వివిధ పరికరాలను అందజేశామని, మీ హయాంలో అటువంటి ఒక కార్యక్రమాలు చేశారా...? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో వెనకబడిన తరగతుల కులాలు తీవ్రంగా నష్టపోయారని, వెనకబడిన తరగతుల వారు మళ్లీ ఆదరణ పొందాలంటే చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వప్రసాద్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యనారాయణ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, జిల్లా తూర్పు కాపు సాధికార సంఘం అధ్యక్షుడు పల్లి సురేష్, జిల్లా బీసీ సంఘాల కార్యదర్శులు, వివిధ టిడిపి రాష్ట్ర కార్యదర్శులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సురపు రామ్మోహన్, ఆమదాలవలస బీసీ సెల్ కార్యదర్శి చింతాడ వాసుదేవ్, టిడిపి సరుబుజ్జిలి మండల అధ్యక్షులు అంబాల రాంబాబు మరియు టిడిపి కార్యకర్తలు బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సోషలిస్ట్ దేశ వ్యవస్థాపకుడు లెనిన్ అని సీపీఐ సీనియర్ నాయకులు చాపర సుందర్‌లాల్ అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా స్థానిక కామ్రేడ్. ఎస్‌ఆర్ దాసరి క్రాంతిభవన్‌లో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుందర్‌లాల్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు మార్క్సిజాన్ని అనువర్తింపజేసి, శ్రమజీవులందరినీ విప్లవ పథాన నడిపించిన ఘనత లెనిన్ దని, లెనిన్ మరణించి వందేళ్లయినప్పటికీ నేటికీ లెనిన్ మన స్మృతి పథంలో మెదులుతూనే ఉన్నారన్నారు. దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతగా ఆయన నిలిచారన్నారు. దోపిడి నుంచి నుంచి మానవులకు విముక్తి చేయడానికి మార్క్స్ ఎంగిల్స్ పదును పెట్టిన సిద్ధాంత వెలుగులో లెనిన్ చూపిన బాటలో పయనించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. వర్గ రహిత, దోపిడీ రహిత సమాజం కోసం లెనిన్ ఎనలేని సేవలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు డోల శంకరరావు, చిక్కాల గోవిందరావు, మొజ్జాడ యుగంధర్, పట్టణ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వసంత్ మహిళాసమైక్య నాయకురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

పలాస : మండలం మామిడిపల్లి గ్రామంలో లెనిన్ శత వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి సిపిఐ ఎల్.ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు బొడ్డు వాసుదేవరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్యాలో నిరంకుశ, దోపిడీ పాలనను కార్మిక కర్షక నాయకత్వంలో సోషలిస్టు వ్యవస్థను నిర్మించి ప్రపంచానికి పరిచయంల చేసిన మహనీయుడని అన్నారు. దోపిడీ పీడనలేని వ్యవస్థ కోసం సోషలిజం ఒక్కటే పరిష్కార మార్గమని, మార్క్సిజాన్ని మరింత సుసంపన్నం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మద్దిల రామారావు, ఏఐసిసిటీయు రాష్ట్ర నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు, ఏఐకెఎం జిల్లా నాయకులు వంకల అప్పయ్య, పాపయ్య, ఐప్వా జిల్లా నాయకులు కోనారి ఈశ్వరమ్మ, బ్రాంచ్ కార్యదర్శి జడ్డే జోగారావు, రాజారావు, శివశంకర్, నేతాజీ, బాలరాజు, తవిటయ్య, జగదీష్, జానికిరావు, పున్నయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

పోర్టు నిర్మాణ వ్యయం నుండి 1 శాతం సంక్షేమనిధి వసూలు

ఆర్టీఐ దరఖాస్తుపై 24న జే.సి.ఎల్. విచారణ

విశాలాంధ్ర-టెక్కలి : సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మిస్తున్న పోర్టు వ్యయం నుండి భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం 1శాతం సెస్సు వసూలుపై చేసుకున్న ఆర్టీఐ మొదట అప్పీలుపై జనవరి 24వ తేదీన జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్, విశాఖపట్నం వారి కార్యాలయంలో విచారణ జరుగు తుందని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు తెలిపారు. ఈ సందర్భంగా టెక్కలి తొలుసూరుపల్లి రోడ్డులోగల స.హ.చట్టం రక్షణ వేదిక జిల్లా కార్యాలయంలో ఆయన ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మిస్తున్న పోర్టు నిర్మాణ వ్యయం నుండి ఒక శాతం సెస్సు చొప్పున కార్మిక శాఖ ఎంత వసూలు చేసింది ఆధారాలతో తెలుపగలరు. పోర్టు నిర్మాణ వ్యయం ఎంత అందులో నుండి ఎంత సెస్సు చెల్లించవలసి ఉంటుంది, సెస్సు వసూలుకు కార్మికశాఖ జారీ చేసిన నోటీసులు, ఉత్తర్వులు, పోర్టు యాజమాన్యం చెల్లించిన సెస్సు వివరములు తెలుపుతూ వాటి సర్టిఫైడ్ కాపీస్ అందించాలని, సెస్సు వసూలు చేయవలసిన కార్మిక శాఖ అధికారి పేరు, హెూదా, చిరునామా తెలుపమని అక్టోబరు 30, 2023న డి.సి.ఎల్. కార్యాలయం శ్రీకాకుళం వారికి ఆర్టీఐ యాక్ట్ 2005, సెక్షన్ 6(1) ద్వారా దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. అందుకు డి.సి.ఎల్. కార్యాలయం మీరు కోరిన సమాచారం జే.సి.ఎల్. కార్యాలయంలో లభిస్తే దరఖాస్తు దారునికి అందించమని ఆర్.సి. నెంబరు. 2ఏ970/2023 నవంబరు20, 2023 ద్వారా దరఖాస్తును జే.సి.ఎల్.విశాఖపట్నం వారికి సెక్షన్ 6(3) ద్వారా బదిలీ చేసినట్లు దరఖాస్తు పెట్టిన నెలరోజులకు తెలిపారు. ఎప్పటికీ కోరిన సమాచారం సంబంధిత కార్మిక శాఖ అధికారులు అందించనందున ఆర్టీఐ యాక్ట్ 2005, సెక్షన్ 6(3) ప్రకారం మొదట అప్పీల్ డిసెంబరు9, 2023న జే.సి.ఎల్.కార్యాలయం విశాఖపట్నం వారికి చేయడం జరిగింది. ముప్పై ఐదు రోజుల్లో దరఖాస్తుదారుడు కోరిన సమాచారం నిర్దిష్ట కాలపరిమితి లోపల అందించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఎట్టకేలకు తాఖీదు సంఖ్య ఎ/2577/2023, జనవరి09, 2024 పేరిట లేఖ ద్వారా జే.సి.ఎల్.కార్యాలయంలో జనవరి 24, 2024న విచారణకు హాజరు కావాలని డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్, దరఖాస్తుదారుడుకు మొదట అప్పీల్ అధికారి కోరుతున్నారు.

బీమిలిలో సీఎం జగన్ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 27వ తేది శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్న ఉత్తరాంధ్ర సన్నాహక మహా సభను ప్రతీ ఒక్క వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు విజవంతం చేయాలని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆదివారం పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వైస్సార్సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న ధర్మ పాలనను కోరుకుంటున్నారని ఈనెల 27వ తేదిన బీమిలిలో సీఎం జగన్ నిర్వహిస్తున్న సన్నాహక సభను జయప్రదం చేయాలని సీఎం సందేశం చాలా ముఖ్యమైనదని తెలియజేశారు. భీమిలిలో 34 నియోజకవర్గాల వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలతో విభిన్నమైన సమావేశమని, ప్రతీ నియోజకవర్గంనకు 20 నిముషాలు సీఎం కేటాయించి మాట్లాడం జరుగుతుందని, పార్టీ క్యాడర్‌కు సీఎం మంచి సందేశం ఇవ్వనున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పాలన మన రాష్ట్రంలోనే జగనన్న కొనసాగిస్తున్నారని వివరించారు. దుష్ట శక్తులన్నీ ఏకమైన సీఎం జగన్‌ను ఓడించలేరని మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డే నని ఎమ్మెల్సీ సురేష్ బాబు అన్నారు. 175/175 అసెంబ్లీ సీట్లు వైస్సార్సీపీ గెలుస్తుందని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈ సమావేశంలో 5 మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పిఏసిఎస్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు, ఏఎంసి చైర్మన్‌లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జంబాడ గ్రామంలో మామిడి శ్రీకాంత్ పర్యటన

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని చొర్లంగి పంచాయితీ, జంబాడ గ్రామంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మెన్ మామిడి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు గిరిజనులు తమ సమస్యన్ని శ్రీకాంత్ దృష్టికి తీసుకువెల్లగా ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువులు నాయుకులు,గ్రామస్థులు,గిరిజనులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి

విశాలాంధ్ర-మందస : మండలం సొండిపూడి గ్రామంలో శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేదు. ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలు చేసేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన జై భీమ్ యువజన సంఘం ముందుకు వచ్చి 50వేల రూపాయలతో శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు, నూతన భవన నిర్మాణ పనులు ఆదివారం చేపడుతున్నారు. పూర్తి స్థాయిలో శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సంఘం సభ్యులు ఎం.కృష్ణయ్య, దడ్డ కిరణ్, ప్రేమ్, నగిరి ప్రవీణ్, సాగర్, వాసులు కోరుతున్నారు.

వేగవంతమైన కులగణన

మొబైల్స్‌ను, తంబ్ మిషన్‌ను అప్డేట్ చేయండి : వాలంటీర్లు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో కులగణన వేగవంతమైంది. సచివాలయం సిబ్బంది వాలంటీర్ల సహకారంతో కుల గణన ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. వాలంటీర్ నుంచి మంచి సహకారం అందుతుందని, త్వరత గతిన కుల గణన పూర్తి చేస్తామని చిన్నకాయతో వల్లి సచివాలయం వీఆర్వో ధర్మారావు తెలియజేశారు. వాలంటీర్లు మాట్లాడుతూ మొబైల్స్ మరియు తంబ్ ప్రింటింగ్ మిషన్ వంటి పరికరాలు పాతవైపోవడం వల్ల సాఫ్ట్వేర్ అప్డేషన్ లేకపోవడంతో ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుందని, అందువలన కులగననే కాకుండా కాకుండా మిగిలిన కార్యక్రమాల్లో కూడా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని... దయచేసి ప్రభుత్వం కొత్త పరికరాలు అందించాలని కోరారు.

పోర్టు పనుల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఆమరణ దీక్షకు సిద్ధం

వైకాపా నాయకులు రామిరెడ్డి, మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మూలపేట పోర్టు నిర్మాణం పనుల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఆమరణ దీక్షకు దిగుతామని వైకాపా పార్టీ నాయుకులు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి, ఎంపిటిసి, సర్పంచ్ ప్రతినిధి. సుగ్గు రామిరెడ్డి, భావనపాడు పంచాయితీ సర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అకాసలఖవరంలో ఒక వర్గానికి చెందిన అసంతృప్తి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూలపేట పోర్టుపై ఎమ్మెల్సీ, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దువ్వాడ శ్రీనివాస్ నియంతత్వపోకడలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాసితుల్లో వర్గాలు సృష్టించి, పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, పోర్టు కాంట్రాక్టు పనులు తాను చేస్తూ, సొమ్ము అర్జిస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని అదిష్టానం దృష్టికి తీసుకువెళ్లామని వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. నౌపడ ఎంపిటిసి బత్సల సుధాకర్, మాజీ సర్పంచ్ కోళ్ళ భాస్కరరావులు. మాట్లాడుతూ దువ్వాడ తీరుతో ప్రభుత్వంలో ఉండి కూడా తమ పనులేవి చేసుకోలేకపోయా మని, ప్రజల్లో ఎలా తిరగాలని ప్రశ్నించారు. పార్టీకి ఎల్లప్పుడు విధేయులమే కానీ దువ్వాడకు సహకరించబోమని వారి అభిప్రాయం తెలియజేశారు. అలాగే టెక్కలి నియోజకవర్గం వైసీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాసును ప్రకటించడంపై.. 13 మంది సర్పంచులు, 9 మంది ఎంపీటీసీలు తరపున రామిరెడ్డి, మోహన్ రెడ్డిలు అసంతృప్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. అధిష్టానం సైతం సిత్తు బొమ్మ ఆట లాగ, గత ఎన్నికల్లో దువ్వాడ శ్రీనివాసరావు ను ఎంపి అభ్యర్థి, పెడాడ తిలక్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయించగా, ప్రస్తుతము రాబోవు ఎన్నికలకు సంబంధించి పేడాడకు ఎంపీ, దువ్వాడ కు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకించటం ఎంతవరకు సమంజసమని వారన్నారు. గత నాలుగున్నర ఏళుగా కార్యకర్తలను, నాయకులను విస్మరించి ఇప్పుడు ఓట్ల కోసం దువ్వాడ రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు పనులు చేసి పెట్టలేని నాయకులు తమకు వద్దంటూ నిరసన తెలియజేశారు. ఎంతో శ్రమ పడి రాజకీయంగా కార్యక్రమాలు చేసిన కృపారాణికి, గత 8నెలలుగా ఇన్చార్జి బాధ్యతలు వహించిన దువ్వాడ వాణికి అధిష్టానం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతి, మండల వైసీపీ అధ్యక్షుడు జె. బాబురావు, కే అప్పారావు, డి.భూషన్‌రెడ్డి, ఆర్. రామిరెడ్డి, బి.సుధాకర్, అంగ జనార్ధన్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

MPR LAW COLLEGE
(Approved by Bar Council of India and APSCHE – Affiliated to Dr.BR.Ambedkar University, Srikakulam)
7 Road Junction, Ring Road, SRIKAKULAM – 532001 A.P
Phones: (O)8942359540, 9440193228
Email: mprlc_sklm@yahoo.com

SPOT ADMISSION / MANAGEMENT QUOTA INTO LAW COURSES -2023-24

Sl.No.	Course	Seats available under Spot Admission	Seats available under Management Quota	EWS Quota
01	3 YEAR LL.B	15	16	5
02	5 YEAR B.A.LL.B	55	16	8

LAST DATE FOR SUBMISSION OF APPLICATION::25-01-2024, (for SPOT & MANAGEMENT QUOTA::31-01-2024)
The above said admissions will be made as per the Guidelines Issued by the Convener LAWCET 2021 & APSCHE vide G.O .Ms.No.64, dt.26.05.2006, GO.Ms.No.250.dt.27.10.2008, and all subsequent amendments and the guidelines issued by Convener, Lawcet-2023 and APSCHE on dt.17.01.2024. Applications can be had from the office.

Date: 22.01.2024 PRINCIPAL

నేడు తారకరామ కాలనీలో అన్నసంతర్పన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: అయోధ్య రామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలం కొత్తపేట తారకరామకాలనీ శ్రీరామమందిర అవరణలో అన్నసంతర్పన ప్రసాదవితరణ జరపబడుతుందని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని యంగ్‌బ్యాస్టార్ సభ్యులు, గ్రామ పురజనలు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి శ్రీరామ మందిరంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాలు, ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 2గంటలవరకు భజన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక హారతి ఇవ్వటం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దయకు పాత్రులు కాగలరని వారు కోరారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు జిల్లా నాయకురాలు దుంపల సుందర్శన అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ అవరణలో 41రోజులుగా చేస్తున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు హెల్పర్, వర్కర్లు న్యాయమైన కోరికను తీర్చడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిచడం 41రోజులుగా అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయిఇస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షకులకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : మండలంలో బ్రాహ్మణతర్లా హెూమియో ఆసుపత్రిలో పార్టుటైం యోగా శిక్షకులుగా పని చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెూమియో ఆసుపత్రి వైద్యులు దుర్గాప్రసాద్ పట్నాయిక్ ప్రకటనలో తెలిపారు. హెూమియో ఆసుపత్రిలో పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా యోగా శిక్షణ ఇచ్చేందుకు ఒక పురుషుడు, ఒక స్త్రీ అవసరమని, డిగ్రీ అర్హతతో పాటు యోగాలో అనుభవం ఉన్న వారు ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. స్త్రీలకు 5వేలు, పురుషులకు 8వేలు వేతనం ఉంటుందని, ఆసక్తి గల వారు ఈ నెల 24లోగా ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట : గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. సారవకోట మండలం బుడితి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధర్మాన తేజ్ కుమార్, నాగరాజు, పొన్నాన శంకర్రావు, మెండ మురళీకృష్ణ, రామారావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా దార్శనికుడు చంద్రబాబు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనలో చంద్రబాబు నాయుడు దార్శనికుడని సీనియర్ టీడీపీ నేత, పెద్దజయరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు పేర్కొన్నారు. ఆయన ఆదివారం టీడీపీ కార్యకర్తలతో కలిసి కంచిలి, బలియాపుట్టుగ కాలనీల్లో ఆదివారం బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు అందించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతిచ్చి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు.

పౌరహక్కుల సంఘ సభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస : పౌర హక్కుల సంఘం రెండు రాష్ట్రాల్లో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ విజ్ఞాన భవనంలో మార్చి 9,10 తేదీల్లో జరిగే కార్యక్రమానికి అందరు హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ అన్నారు. ఆదివారం న్యాయవాది పిండి వెంకటరావు కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే మహాసభలకు ప్రజలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామారావు, జిల్లా కార్యదర్శి పిండి వెంకటరవు, సహాయ కార్యదర్శి సోమనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ వైకుంఠరావు, పూర్ణకృష్ణ, ఢిల్లీరావు, జోగారావులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-పలాస : వారంతా చిన్ననాటి స్నేహితులు. ఒకే దగ్గర చదువుకున్నారు..పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొంత మంది వ్యాపార, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 విద్య సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పలాస రైల్వే ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. స్నేహితులంతా ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమనాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మన్మదరావు, బి.ఏన్ రావులతోపాటు పూర్వ విద్యార్థులు రమేష్ పండా, గుంప తాతారావు, గరక శ్రీనులను తలచుకుంటూ వారి మృతికి సంతాపం తెలిపారు. 120మంది పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదిక వద్ద చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి అందరం సత్సంబందాలతో ఉండాలంటూ వారివారి ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు గడిపిన మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. కార్యక్రమం అనంతరం బరువెక్కిన మనసులతో ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

ఘనంగా ప్రకాష్ 69వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ తండ్రి, ఆంధ్ర బ్యాంకు మాజీ డైరెక్టర్, కళాకారుడు, సీనియర్ టిడిపి నాయకులు దివంగత బెందాళం ప్రకాష్ 69వ జయంతి వేడుకలను రామయ్యపుట్టుగలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ప్రకాష్ సతీమణి జ్యోతి బాల, కుమారులు ఎమ్మెల్యే అశోక్, కోడలు నీలోత్పల, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రకాష్ అభిమానులు, గ్రామస్తులు ప్రకాష్ ఘాట్ వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉద్దాన ప్రాంతానికి ప్రకాష్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బి రమేష్, ఎస్.వి.రమణ, బాసుదేవ్ రౌలో, భీమా రౌలో, మని చంద్రప్రకాష్, మని బాబు, రమేష్, అనిల్, భావన రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే పిల్లలను చదివించాలి

యాదవ ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుంజయరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: యాదవులు తమ పిల్లలను చదివించుట ద్వారానే జీవన ప్రమాణాలు మెరుగుపచుకోవాలని, బడి ఈడు పిల్లలను బడి బయట ఉంచకుండా ప్రతి ఒక్కరిని చదివించి, తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు కృషిచేయాలని యాదవ ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డొక్కర ధనుంజయరావు అన్నారు. ఆదివారం మండలం కొత్తపేట శివకేశవ పంక్షన్ హాల్లో జరిగిన యాదవ విద్యానవ చైతన్య సదుస్సులో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, విజ్ఞానంతోనే యాదవుల ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలు ముడిపడి ఉన్నాయని ఆ దిశలో అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీవైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, యాదవ నాయకులు ముద్ద రామదాసు, బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, పిట్ట అప్పారావు, కొనారి సింహాచలం, పిలక ధనుంజయరావు, ఉల్లాకుల నీలకంఠేశ్వరరావు, కొర్రాయి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పుణ్యవతికి ఘన సన్మానం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతికి ఆదివారం ఆకాశలకవరం గ్రామంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. నరసాపురం పంచాయతీ సర్పంచ్ దుఖ భూషణ్ రెడ్డి శాలువ, జ్ఞాపిక, పూలమాలల తో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి సిగ్గు రామిరెడ్డి, సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి,జగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ, గోవిందాపురం సర్పంచ్ వెయ్యి రామిరెడ్డి, సంతబొమ్మాలి సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ కళింగపట్నం అప్పారావు, ఎంపీటీసీ చింతల రాజులు, కోల్లిపాడు సర్పంచ్ గొరుసు సవరయ్య, ఎంపిటిసి బొంగు కొండయ్య, అంగ మల్లేష్, బి సుధాకర్, కోళ్ల భాస్కరరావు తో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

277వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ ఆదివారం 277వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 277వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 535 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ అంబటి లక్ష్మీరాజ్యం గారు,రఫీ,పెట పద్మ, రిటైర్డ్ నేవీ ఎస్ సుమంత్, మోహన్, నరసింహ, ముత్యలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన పలాసపురం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం పలాసపురం గ్రామంలో ప్రసిద్ధి చెందిన కపిళేశ్వర విరించి నారాయణస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. పుష్యమాసంలో ఆదివారం రోజున స్వామివారిని దర్శించి శివలింగం పైగల బూడిదను చర్మానికి రాసుకుంటే చర్మ వ్యాధులు వెంటనే నివారణ అవుతాయని భక్తుల విశ్వాసం. అందువలన పుష్యమాసంలో ఈ ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తారు.

శ్రీకాకుళం జిల్లా అప్సా అధ్యక్షునిగా కొర్లాం అప్పలాచార్యులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం జిల్లా ప్రైవేటు పాఠశాలల అధ్యక్షునిగా గార మండలం శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ కొర్లాం అప్పలాచార్యులు ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం గార మండలం కొండపై జిల్లా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అప్స రాష్ట్ర కౌన్సిల్ కోఆర్డినేటర్ ఎం రామ్మోహన్రావు ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా నరసన్నపేట మండలం విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ ఈగల వేణు, కోశాధికారిగా రొట్టవలస కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బెవర హరినారాయణ, ఉపాధ్యక్షులుగా ఎచ్చెర్ల మండలం విశ్వశాంతి స్కూల్ పులగం సూరారెడ్డి, కార్యదర్శిగా టెక్కలి మండలం నౌపడ రామారావు పిఆర్‌ఓగా ఎచ్చెర్ల మండలం పొన్నాడ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కొత్తకోట శ్రీరామ్ మూర్తి, గౌరవాధ్యక్షులుగా చల్లపేట ఎంఎస్ఎన్ స్కూల్ కరస్పాండెంట్ మామిడి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఎన్నుకోవడం జరిగింది. తొలుత జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో అప్స రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ వి సుందరరామ్ బడ్జెట్ పాఠశాల నిర్వహణలో సమస్యలకు పరిష్కారాలు ప్రభుత్వ జీవోలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట జనార్దన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని సింహాచలం, ఫైనాన్షియల్ సెక్రటరీ పి భాస్కరరావు, ఉత్తరాంధ్ర అధ్యక్షులు ఇలపండ గణపతి రావు, శ్రీకాకుళం జిల్లా అప్సా మాజీ అధ్యక్షులు గట్టి పాపారావు, శ్రీకాకుళం జిల్లా అన్ని నియోజకవర్గాల అధ్యక్షులు, కార్యదర్శులు, కరస్పాండెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టెక్కలిను గెలిపించి జగనన్నకు కానుకనిద్దాం

టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కానుక ఇద్దామని టెక్కలి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోగల చిన్నసాన, రామేశ్వరం, కొత్తపల్లి, సరియాపల్లి, దంత, కురుడు, కిష్టుపురం, మాసాహెబ్‌పేట, తాటిపర్తి, నీలంపేట, పట్టుపురం, కస్తూరిపాడు, విశ్వనాధపురం పంచాయతీలలో ఆయన విస్తృతంగా పర్యటించి నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించాలని, టిడిపికి గెలిపిస్తే జగనన్న అందించిన సంక్షేమ పథకాలు అందవని, మళ్లి టిడిపి నాయకులు చుట్టూ సంక్షేమ పథకాలు కోసం తిరగాల్సి ఉంటుందని ఇంటింటికి వెళ్లి ప్రజలకు చెప్పాలని, జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేస్తే సంక్షేమ పథకాలు అందటంలోపాటు మరిన్ని సంక్షేమ పతకాలు అందిస్తారని ఓటర్లుకు, లబ్ధిదారులకు వివరించాలన్నారు. అలాగే గ్రామ స్థాయినుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి టెక్కలి నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురవేద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు దుక్క రోజారామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, సర్పంచ్‌లు గొండు చాందని, పిట్ట భారతి, బి.పావని, కోతి చిన్నారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొండు మురళి, పొన్నాన మోహనరావు, పిట్ట శ్రీనివాస్, బోనేల ఎల్లయ్య, గడ్డవలస నాగభూషణరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా కేంద్రంగా రాజకీయ క్రీడ...!

- ఇచ్చిన స్థలం రద్దుకు ప్రయత్నం
- ఆక్రమణలకు అధికారపార్టీ యత్నం

విశాలాంధ్ర-ఆమదాలవలస: యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యమని సన్నాయి నొక్కే ప్రజా ప్రతినిధులు అధికారులు ఆ కేంద్ర నిర్మాణానికి అడ్డంకులు కల్పిస్తూ రాజకీయ క్రీడ ఆడుతున్నారు. విషయం తెలిసిన యోగ అభ్యాసకులు ఇదేమి సౌజన్యం అంటూ ఆశ్చ ర్యపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే ఆముదాల వలస పట్టణంలోని సాయి నగర్ వద్ద స్వర్గీ య బిఆర్ రాజగోపాల్‌రావు వంశధార ప్రాజె క్టు కార్యాలయం ఉండగా దానికి సంబంధిం చి కొంత ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలంలో సర్వే నెంబర్ 30 అనుసరించి 20 సెంట్లు యోగా భవనం నిర్మాణానికి 2004 ఫిబ్రవరి 10వ తేదీన అప్పటి ల్యాండ్ ఎక్కువ చేసిన డిప్యూటీ కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంజూరు చేశారు. అందుకు సంబంధించిన పట్టా కూడా నిర్వాహకులకు అందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా అప్పటి మంత్రి తమ్మినేని సీతారాం ఫిబ్రవరి 20వ తేదీన యోగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కేంద్ర భవన నిర్మా ణానికి అప్పటి మంత్రి ఇప్పటి అధికార శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం భవన నిర్మాణానికి నిధులు సమ కూరుస్తానని హామీ కూడా ఇచ్చారు. ఈ సమయంలో కేంద్ర నిర్మాణానికి నిధులు వస్తే కేంద్రానికి కేటాయించిన స్థలంలో యోగా నిర్వాహకులు స్థలాన్ని చదును చేశారు. తరువాత నిధులు లేని తో భవన నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. మళ్లీ ఇప్పుడు అదే స్థలంపై అధి కార పార్టీ నేతల కన్ను పడింది. ఎలాగూ యోగా కేంద్రం నిర్మించక పోవడంతో దాన్ని బిఆర్ వంశధార ప్రాజెక్ట్ అధికారుల చేతే తమకు సిబ్బంది క్వార్టర్స్ నిర్మించాల్సి ఉందని యోగా కేంద్రానికి ఇచ్చిన స్థలాన్ని తమకు తిరిగి ఇవ్వాలని రెవెన్యూ అధికారు లకు వినతి పత్రం ఇప్పించారు. విషయం తెలిసిన యోగ క్రీడాకారులు అధికారికంగా కేటాయించిన స్థలం తిరిగి ఇచ్చే మనడం ఎంతవరకు సమంజసం అని నిలదీస్తున్నా రు. ప్రభుత్వం తగిన నిధులు ఇవ్వక పోవడం తోనె యోగా కేంద్ర భవనం నిర్మించ లేకపోతు న్నామని వాపోతున్నారు. కేంద్ర భవన నిర్మా ణానికి నిధులు మంజూరు చేయకుండా ఇచ్చిన స్థలం తిరిగి ఇచ్చే మనడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఈ స్థలంతో పాటు పరిసర పరిసర ప్రాంతాల్లో ఉన్న సుమారు 70 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని అధికార పార్టీ నేతలే స్వాధీనం చేసుకునేందుకు ఇలా అధికారులతో రాజకీయ క్రీడ ఆడుతున్నట్లు తెలిసింది. యోగా భవనానికి కేటాయించిన స్థలాన్ని రద్దు చేస్తే దానితోపాటు చుట్టూ ఉన్న కోట్ల రూపాయల విలువ చేసే స్థలం అధికార పార్టీ నేతల కొందరు ఆక్రమించుకోవడానికి పావులు కదుపుతున్నట్లు సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇది సరికాదని యోగా కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే నిర్మిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. ఇక ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ క్రీడలో అధికార పార్టీ నెగ్గుతుందా లేక యోగా కేంద్రం నిర్మించి విజయం సాధిస్తారు వేచి చూడాలి.

వైసీపీని ప్రజలు తిరస్కరిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శిరీష

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో ప్రజలు వైసీపీ ని తిరస్కరిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. ఆదివారం పలాస టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రం లో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు లేవని అన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశారని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం అమ్ముతూ జగన్.. మందుబాబులను కూడా మోసం చేశారని మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని చెప్పారన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు, కరెంట్ ఛార్జీలు పెంచారని చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతానన్నారు . టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదని వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారని అన్నారు. టీడీపీ వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని 80 రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాం సంపద సృష్టించే మార్గం చూపించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని అన్నారు. 3 రాజధానుల పేరుతో 3 ముక్కలాట ఆడుతున్నారని, రాష్ట్రంలో ఇసుక, మట్టి దోపిడీ చేస్తున్నారని అన్నారు.డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు సామాజిక న్యాయం చేశానని జగన్ చెప్తున్నారని . జీఓ నంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలని జీఓ నెం. 3ని మళ్లీ ప్రవేశపెట్టి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను టీడీపీ తీసుకుంటుందన్నారు. అవసరమైతే కోర్టుల్లో పోరాడైనా అమలు చేసే బాధ్యతను తీసుకుంటుందన్నారు. గిరిజన సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 16 పథకాలను జగన్ రెడ్డి నిలిపివేశారని తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని, రక్షిత నీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అంద చేస్తామన్నారు. పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా రైతులు మునిగిపోయారు నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారు బీసీలకు ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తాం అన్నారు ఒక్క జగన్ వచ్చాక బీసీలకు రూపాయి ఖర్చు పెట్టారా? అని ప్రశ్నించారు.

వైసీపీ ప్రభుత్వం పోతేనే రాష్ట్రాభివృద్ధి

- టీడీపీ శ్రేణులు 80 రోజులు ప్రజలు మధ్య ఉండాలి
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : ఈ అరాచక, అవినీతి, నియంతృత్వ పాలన సాగిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గల వైసీపీ ప్రభుత్వం పోతేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్యే, పాతపట్నం టీడీపీ ఇంఛార్జి కలమట వెంకటమణ మూర్తి అన్నారు. ఆదివారం కొత్తూరు కలమట కళ్యాణ మండపంలో స్థానిక ఆ పార్టీ నాయుకులు తో కలిసి ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. ఈ 57 నెలల వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఏఒక్క సామాజిక వర్గానికి మేలు జరగలేదు ఎస్.సిలకు ఇవ్వవలసిన చాలా పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. ఆ వర్గాల మీద ఆకృత్యాలు, దాడులు పెరిగి పోయాయని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు. ఆర్టీసి, విద్యుత్ ఛార్జీలు పలు సార్లు పెంచారు ,చెత్త పై పన్ను వేశారు.మద్యం ఏరులై పారుతుంది, చీఫ్ రకం మద్యం విక్రయించి తాగుడు అలవాటు ఉన్న వారి ఇల్లు, వల్లు గుల్లవుతోంది, కొందరు ప్రాణాలు కోల్పోయారు. మద్యనిషేధం చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుదామని అన్న జగన్ మాటలు ఏమైనాయని అన్నారు భూ రక్షణ చట్టం అమలుకొస్తే మన భూములు మనవి కాకుండా పోతాయి హక్కులు కోల్పోతాయన్నారు. ప్రతిఏటా జనవరి ఒకటిన జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది. ఇక ఇప్పుడు ఎన్నకలముందు మేఘా డీఎస్సీ అని ప్రభుత్వం అంటుంది. ఈ మాటలను నిరుద్యోగులు నమ్మరు అని అన్నారు. గ్రామీణ రోడ్లు ,కొన్ని ప్రధాన రోడ్లు గోతులతో దర్శనం ఇస్తున్నాయి. ఇదేనా అభివృద్ధి అని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం తప్పకుండా అధికారం లోకి వస్తుంది అధినేత చంద్రబాబునాయుడు బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీలో ఇచ్చిన అన్ని హామీలు నేరవెరుతాయి. టీడీపీ నాయుకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు మన హామీలు చెప్పాలి. వైసీపీ అరాచక పాలన చెప్పాలి. వారిని ఓటింగ్‌కు సమాయత్తం చేయలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిటీ, క్లస్టర్ ఇంచార్జీలు అగ తముడి అరుణకుమార్, నెల్లి అచ్చుతరావు, చింతడ కోటిస్వరారవు, వి.సుధాకర్, పి.కులశేఖర్ తదితరులున్నారు.

శ్రీ మహా మృత్యుంజయశ్వర స్వామి ఆలయానికి శుభరాట

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని ముత్యాలపేట గ్రామంలో శ్రీమహా మృత్యుంజయశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం పాలకొండ వాస్తవ్యులు, వేద పండితులు శ్రీ కూర్మానాథ శర్మ, స్థానిక పురోహితులు విజయ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శుభరాట వేశారు. ఈ సందర్భంగా వినాయకుడు,సుబ్రమణ్య స్వామి,అయ్యప్ప స్వామి,శిరిడి సాయిబాబా, మోక్ష సీతారామస్వామి, నవగ్రహాలు ఆలయాలు ప్రతిష్ఠ కార్యక్రమములు ఫిబ్రవరి 16 నుండి19 తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పాతిన చంద్రశేఖర్ మాస్టారు, గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాల మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలి

తెదేపా అధ్యక్ష కార్యదర్శులు భీమారావు, అప్పన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాలి... తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించాలని సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న కోరారు. ఆదివారం భావనపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేద, బడుగు బలహీన వర్గాలకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెంనాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చారని అన్నారు. అనంతరం పార్టీ కార్యకలాపాలపై, భవిష్యత్తు ప్రణాళిక పై కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయుకులు అల్ల దానేసు, కూచెట్టి కాంతారావు, అట్టాడ రాంప్రసాద్, పంగ ఆసిరినాయుడు, ఆరింగి వసంతరావు, శవ్వాన ప్రసాదరావు పాల్గొన్నారు.

సామంత సామాజిక వర్గం ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని సామంత సామాజిక వర్గం ఆత్మీయ కలయిక కార్యక్రమం ఎర్ర గోవింద పుట్టుగ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్‌బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సామంత సామాజిక వర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని అన్నారు.సామంత సామాజిక వర్గానికి ప్రగతి పథంలో నడిపించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ కు సామంత కుల సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సామంత సామాజికవర్గ నాయకులు పాల్గొన్నారు.

గంటలోనే మొబైల్ స్వాధీనం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గంటలోనే కనుగొని బాధితునికి పోలీసులు అప్పగించారు. ఒడిశ్శా జయంతి పురంకు చెందిన గణేష్‌కుమార్ సాహు ఆదివారం పట్టణంలో మార్కెట్‌కు వస్తూ మార్గమధ్యంలో తన మొబైల్ ఫోను పోయినట్లు గుర్తించి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేసారు. తక్షణం స్పందించిన పోలీస్ సిబ్బంది పోయిన మొబైల్ ఫోను గుర్తించారు. ఫోన్ రికవరీలో శ్రమించిన సిబ్బంది రమణ, బషీర్‌లను ఇన్‌స్పెక్టర్ ఇమాన్యుల్ రాజు అభినందించారు.

బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా సింగుపురపు

విశాలాంధ్ర-అరసవల్లి : జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్‌గా సింగుపురపు వెంకటరమణను నియమించినట్టు బిజెపి జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందచేసారు నూతన సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రావి బాబ్జీ, జిల్లా కోశాధికారి చిగిలివల్లి రాజేశ్, జిల్లా సోషల్ మీడియా కొ- కన్వీనర్ గురుగుబెల్లి రాజశేఖర్, సతీష్, పట్నాయక్‌లు పాల్గొన్నారు.